# ఇంకా రాసేవాడినే కానీ...



- నల్లా సాయిరెడ్డి

నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల పాద

పద్మములు ఈ చిరు పుస్తకం అంకితం.

# ప్రథమ కథా సంపుటి

## ఇది క్రమం.......

1. కడసారి కోరిక
2. జనారణ్యంలో ఒంటరి ప్రాణం
3. సగటు జీవి(క)థ
4. కళకాలం నిలవాలి
5. సశేషం
6. బంపర్ ఆఫర్
7. ఫారెన్(ఫో)మోజు
8. మేఘం వీడిన రాత్రి
9. నిర్ణయం తీసుకునే వాడినే...కానీ...
10. ఆ(పో)శా కిరణం
11. టు(టూ)లేట్

## ఇంకా రాసే వాడినే.... కానీ....(సంపుటి పేరు)

## మీ...

## నల్లా సాయి రెడ్డి

# కడసారి కోరిక

అప్రయత్నంగా నా కళ్లనిండా నీళ్లు సుడిగుండాలు తిరిగాయి. నా ప్రాణంతో సమానంగా చూసుకుంటున్నాను. ఒక్క క్షణంలో నా మనసులా పగిలి, కాపాడమని ఆర్తనాదం చేసినట్లు అనిపించింది. నా చేతులారా... నేను జారవిడుచుకున్నాను... దాదాపు కొన్ని పదుల సంవత్సరాలు ప్రతి సెకను... క్షణం కూడా దూరమవనంతగా, నా జీవితంలో తోడుంది.. కాని ఇప్పుడు...

అంతవిషాదంలోనూ, నా ముఖాన దుఃఖంతో మునిగిన చిరునవ్వు.. ఎప్పుడూ అంతే.. నా మనసులో పెంచుకున్న ఆప్యాయత తప్పు... అంచనాలు చాలా తప్పు. నా జీవితంలో కూడిన ఏ వ్యక్తిని అర్థం చేసుకోలేకపోయాను. నా నుంచి ఎదురు చూసిన ఆప్యాయతను చూపించలేకపోయాను. కుటుంబం కోసమే కదా రాత్రి, పగలు కష్టపడ్డా... అనుకున్నానే గాని, తండ్రి నుంచి పిల్లలకు అందించే రక్షణ, సహచరి కోరుకునేది ఏది... అందించలేని, ఒక గ్రహాంతర వాసిలా... సరిగ్గా చెప్పాలంటే... ఒక యంత్రంలా పని చేశాను.

నా నుంచి కేవలం డబ్బు అవసరాలను తీర్చే ఏటీయంలా వాడుకునే వారినే గొప్ప అంచనాలతో పెంచుతున్నానని తెలియలేదు. తీరా తెలిసే సమయానికి... దేవతలా వరమందించి, తన చల్లని ఒడిలో సేద తీర్చింది.

..........................................

"జ్యోతి... కొంచెం సర్దుకో.... ఈ సారికి అన్నయ్యనే ఎక్స్‌కర్షన్‌కు పంపిద్దాం. మళ్ళీ డాడికి సెలవు దొరికిన రోజు శిల్పారామం వెళ్దాం...." అంటూ లక్ష్మి చెప్పిన మాటలకి ఎంతో ఉత్సాహంగా వచ్చిన జ్యోతి చిన్నబుచ్చుకుంది. అయినా త్వరలోనే అర్థం చేసుకుంది. నాలుగు రోజుల తరువాత హడావిడిగా శిల్పారామంలో గడిపేసి అయిపోయిందనిపించాను.

అన్నయ్య పుస్తకాలక అట్టాలు వేసి మరో సంవత్సరానికి వాడుకుంటుంది. ఇలా సర్ధుకుపోవడం నేర్చుకుంది. త్వరలోనే  పరిస్థితులు బాగో లేక అంతవరకు ఇద్దరూ ఒకే స్కూల్‌లో చదివే వాళ్ళు కాస్త జ్యోతిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, సురేష్‌ని మాత్రం అదే స్కూల్‌లో ఉంచి, చదివిస్తున్నాను.

ఉదయం 10 గంటలకు ఆఫీసుకెళ్తే, సాయంత్రం 6 గంటలకు వచ్చేయడం నా డ్యూటీ. అయితే ఏనాడు సాలరీ లేని 24 గంటల వంటల యుద్ధం లక్ష్మిది. నాలో సగభాగమైన నాటి నుండే కష్టాలు పంచగలిగానే కానీ, ప్రేమను పంచలేకపోయాను. వచ్చి రాగానే సురేష్ క్రికెట్ గ్రౌండ్‌కి, జ్యోతి ట్యూషన్‌కి పరుగెత్తే వారు. సరిగ్గా 6 గంటలకు మొదలవుతుంది అసలు యుద్ధం. స్పోర్ట్స్ చూస్తానని రిమోట్స్‌తో మారుస్తూ, పెద్ద రణరంగమే సృష్టించేవారు. ఆఫీసు ముగించుకొని ఇంట్లో అడుగుపెట్టేసరికి, జ్యోతి తన రూమ్‌లోకి వెళ్ళి... పుస్తకాల లోకంలో మునిగిపోయేది. కాని వాడు మాత్రంనిద్ర వచ్చే వరకు స్పోర్ట్స్ చూసి వెళ్ళి పోయేవాడు. ఇది ప్రతి రోజు జరిగే జీవిత యుద్ధం.

..........................................

సెలవులు మొదలవడంతో కొలిగ్స్, స్పోర్ట్స్ షాపింగ్ చేయడం మొదలు పెట్టారు. ఇంతలో సురేష్ కోసం క్రికేట్ కిట్ కొనాలనిపించింది. వాడు సచిన్‌లా క్రికేట్‌గ్రౌండ్‌లో అడుగుపెడుతుంటే చూడాలనిపించింది.

చూస్తూండగానే కాలం గిర్రున తిరిగింది, సెన్లు, నిముషాలు, గంటలు, రోజులు, వారాలు, నెలలు కాదు ఏకంగా సంవత్సరాలు కాలగర్భంలో కలసిపోయాయి. సురేష్ క్రికెట్ ఛాంపియన్ లీగ్‌ను దాటి యూనివర్సిటీ స్థాయిలో ఆడాలనే నాకోరిక కోరికగానే మిగిలిఉంది. జ్యోతికి మాత్రం పెళ్ళి చేయాల్సిన వయసు వచ్చేసింది. రఘు, జ్యోతిల పెళ్ళి జరిగిపోయింది. పొత్తిళ్ళలో ఒదిగిపోయిన బిడ్డ, ఈనాడు కళ్యాణ వస్త్రాలతో ఆశీర్వాదం కోసం నిరీక్షిస్తుంటే... ఆసమయాన తొలిసారి మనసులో ప్రేమ కన్నీళ్ళ రూపంలో తన్నుకొచ్చింది.

లక్ష్మి కళ తప్పినట్టుగా దిగాలుగా ఉంది. సహజమే కదా అనుకున్నాను. "స్పోర్ట్స్‌లో రాణించాలంటే ప్రాక్టీస్ కావాలి. ఉదయం 5 గంటలకు రావాలంటే 9 వరకు రానే రాడు... మధ్యాహ్నంకి వెళ్ళిపోతాడు... ఇక ఇలాగే అయితే ఎవరూ సురేష్‌ను గెలిపించలేదు..." తీవ్ర నిర్వేదం మాట్లాడి, ఫీజు 5వేలు రిటర్న్ ఇచ్చేసి వెళ్లాడు. సురేష్‌కి ట్రైనింగ్ ఇచ్చే కోచ్... అని చెప్పి భోరుమంది. ఉదయం వెళ్ళి, బాగా పొద్దుపోయాక వచ్చాడు... "ఏంటీ...ప్రాక్టీస్‌కి వెళ్లడం లేదంట... " అని అడిగాను ముక్తసరిగా...

"అయితే... ఎప్పుడూ ఒకే ఆట... ఏమి..ఆ..డ..తా..ను..." మూత పడుతున్న కళ్ళు...కూడ బలుకుతున్న మాటలు. ఇంతకు ముందు తిరిగేవాడు... కాస్త ధూమపానం, మద్యపానం, డ్రగ్స్... ఇలా అంచెలంచెలుగా ఎదిగిపోయి, చివరికి కటకటాల వరకు ఎదిగిపోయాడు. సమయానికి డబ్బివ్వక పోతే ఏకంగా చైన్‌స్నాంచింగ్‌తో పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరగడం నాకు ప్రతిరోజు చేసే పనుల్లో చేరిపోయింది. అంతగా ఎదిగిపోయిన కన్న కొడుకును చూసి, తల్లి గుండె ఆగిపోయి, నన్ను ఒంటరిని చేసి వెళ్ళిపోయింది. ఒకరి కష్టాలకు ఒకరు ఓదార్చుకునే ఆధారం కరిగిపోయింది.

ఆస్థిరపరున్ని కాక పోయినా, గౌరవాభిమానాలకు విలువనిచ్చి బ్రతికే వాణ్ణి. మధ్యతరగతి మనిషిగా కొడుకును పెంచడంలో విఫలమయ్యానని తెలిసే సమయానిక... పరిస్థితి చేయిదాటిపోయింది.

..........................................

లక్ష్మి ఒంటరిని  చేసి వెళ్ళిపోయిందన్న విషాదం నుండి తేరుకొని బయటపడి, ఆఫీసుకి వెళ్ళిన నాకు పదవీ విరమణ పదం

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=726**

* * *